News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :342 | ఖమ్మం | సోమవారం,జనవరి 22, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ నేడే

## మధ్యాహ్నం 12.30కు అభిజిత్ లగ్నంలో ముహూర్తం

- ముందుగా 56 రకాల భోగ్ ప్రసాదం నివేదన
- 70 ఏళ్ల తర్వాత నూతన మందిరంలోకి రామ్ లల్లా
- హనుమ, సోదరులు లక్ష్మణ, భరత, శత్రుఘ్నులూ..
- కొత్త విగ్రహం ముందే పాత విగ్రహాల ప్రతిష్ఠ
- తొలిగా మోదీకి.. రేపటి నుంచి ప్రజలకు దర్శనం
- ఆధ్యాత్మిక శోభతో అయోధ్య నగరం కళకళ
- ఉదయం ఆలయ ప్రాంగణంలో సంగీత విభావరి
- ఏపీ ఘటం, కర్ణాటక వీణా నాదం, తమిళనాడు
- నుంచి నాదస్వరం, మృదంగ విద్వాంసులు
- నేడు 10 లక్షల దివ్వెల వెలుగుల్లో అయోధ్య
- ప్రస్తుతం భూతలం వరకే ఆలయం పూర్తి
- మొదటి అంతస్తులో రామ్‌దర్బార్.. అందులో
- రాజారాం, సీత.. ఏడాది చివరికల్లా మొత్తం పూర్తి

**సీకే న్యూస్ హైదరాబాద్ :** "ఎన్నాళ్లో వేచిన ఉదయం.. ఈనాడే ఎదురవుతుంటే.." అంటూ రామభక్తులంతా ఆ బాల రాముని దర్శనం కోసం తపిస్తున్న సమయం ఆసన్నమైంది! అల సాకేతపురిలో జన్మించి.. సరయూ నది ఒడ్డున ఆటలాడి.. తండ్రిమాట జవదాటని పితృవాక్య పరిపాలకుడిగా ఎదిగి.. హిందూ జన హృదయ సామ్రాట్టుగా విరాజిల్లుతున్న ఆదర్శపురుషుడు, అవతారమూర్తి ప్రాణప్రతిష్ఠ సుముహూర్తానికి ఇంకా కొన్ని గంటలే ఉంది! బాల రాముడి నేత్రోన్మీలనాన్ని తిలకించి పులకించే క్షణాలు దగ్గరికొచ్చేశాయి! మరపురాని ఈ వేడుకలను కనులారా వీక్షించేందుకు.. సంబరాల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకుని ఆ జ్ఞాపకాలను మనసుపొరల్లో దాచుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి తరలి వస్తున్న భక్తులతో అయోధ్యాపుర వీధులన్నీ నిండిపోయాయి! లౌడ్ స్పీకర్లలో వినిపించే రాముడి పాటలతో.. రామయ్య భజనలతో మారుమోగుతున్నాయి!! రెపరెపలాడుతూ ఎగిరే రామ ధ్వజాలతో.. రామనామ సంకీర్తన చేసే సాధుసంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందడి నడుమ.. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలు కానుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని రాముడి విగ్రహం కళ్లకు కట్టిన పుసుపు వస్త్రాన్ని తొలగించి (నేత్రోన్మీలనం అనంతరం) తొలి దర్శనం చేసుకుంటారు. ఆ తర్వాత స్వామివారికి హారతి ఇస్తారు. మంగళవారం నుంచి భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కలగనుంది. కాగా.. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రామ్‌లల్లాకు ముందుగా నివేదించే 56 రకాల భోగ్ ప్రసాదం ఇప్పటికే లఖ్‌నవూ నుంచి అయోధ్యకు చేరుకుంది.

**50 వాయిద్యాలతో మంగళ ధ్వనులు**

రామమందిరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దాదాపు 2గంటల పాటు మంగళ ధ్వనులు ప్రతిధ్వనించనున్నాయి. దీనికోసం భారతీయ సంప్రదాయానికి చెందిన ఘటం (ఏపీ), మృదంగం, నాదస్వరం (తమిళనాడు), వీణ (కర్ణాటక) తదితర 50 రకాల సంప్రదాయ సంగీత వాయిద్యాలను సిద్ధం చేశారు. 22న ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

**కొత్త ఆలయంలోకి రామ్‌లల్లా**

దాదాపు 70 సంవత్సరాల పాటు ఒక గుడారానికి పరిమితమై అక్కడే పూజలందుకుంటున్న పాత రామ్ లల్లా... 21న రాత్రి శయన హారతి అనంతరం 22న సోమవారం కొత్త ఆలయంలో నిద్ర లేవనున్నారు. ఆదివారం రాత్రి హారతి తర్వాత పాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన రామమందిరంలోకి తరలించారు. అలాగే లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, స్వామి హనుమ విగ్రహాలను కొత్త ఆలయంలోకి తీసుకెళ్లారు. దశాబ్దాల అనంతరం ఈ నెల 20, 21వ తేదీల్లో పాత ఆలయం మూసి ఉండటంతో భక్తులకు వరుసగా రెండు రోజుల పాటు రామ్ లల్లా దర్శనం లభించలేదు. ఇప్పుడు వారందరికీ ఆయన కొత్త మందిరంలో దర్శన భాగ్యం కలిగించనున్నారు. కొత్తగా ప్రతిష్ఠించే బాల రాముడి విగ్రహం ముందు భాగంలోనే.. ఈ విగ్రహాలను కూడా ఉంచుతారు. రామ్‌లల్లా పాత విగ్రహం ఎత్తు కేవలం ఆరు అంగుళాలు మాత్రమే కాగా, మిగిలిన విగ్రహాలు అంతకంటే చిన్నవి. ఈ నేపథ్యంలోనే.. పెద్ద విగ్రహాన్ని తయారు చేయించాలని ట్రస్టు నిర్ణయించింది.

**10 లక్షల దీపాలు.. 121 మంది ఆచార్యులు..**

బాల రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని సోమవారం (22న) సాయంత్రం అయోధ్య నగరాన్ని 10లక్షల మట్టి దీపాలు వెలిగించనున్నారు. నగరంలోని 100 ఆలయాలతో పాటు ఇతర ప్రధాన కూడళ్లను దీపాలతో అలంకరిస్తామని ట్రస్టు అధికారులు వెల్లడించారు. ఇక.. అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన పూజా క్రతువుల్లో 121మంది ఆచార్యులు పాల్గొంటున్నారు. కాగా..

వివరాలు 2లో..





## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- పెట్టుబడులకు తెలంగాణ అనువైన రాష్ట్రం
- ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం
- జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు వరుస భేటీలు
- సౌదీ అరేబియా ప్రభుత్వ వర్గాలతోనూ మంత్రి శ్రీధర్ బాబు సమావేశం
- సానుకూలంగా స్పందించిన అనేక సంస్థలు

**సి కే న్యూస్ (సంపత్)జనవరి 21:** పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రమని,కాబట్టి తెలంగాణలో పెట్టబడులు పెట్టడానికి ముందుకురావాలని పలు బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.పెట్టబడులు సాధనలో భాగంగా సౌదీ అరెబియాలో పర్యటిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం నాడు జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో రాత్రి వరకు వరుస సమావేశాల్లో పాల్గొన్నారు.సౌదీ యువరాజు ప్రత్యేక కార్యాలయపు జనరల్ డైరెక్టర్ మహమ్మద్ బిన్ అబ్దుల్లా అల్ రాయెస్ తో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యి తెలంగాణ విధానాలు, ఐటీ పరిశ్రమకు సహకారం అందించడం వంటి అంశాలపై వివరించారు.సౌదీ కంపెనీలు తెలంగాణలు పెట్టబడులు పెట్టేలా

వివరాలు 2లో..

## రామ సేతు తీరంలో ప్రధాని మోదీ..

- ధనుష్కోడిలోని అరిచల్ మునై పాయింట్ సందర్శన
- అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ వేడుకల నేపథ్యంలో ప్రధాని తీర్థయాత్రలు
- దక్షిణ భారత దేశంలోని పుణ్య క్షేత్రాలలో మోదీ పూజలు

హైదరాబాద్ :అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రామాయణంతో సంబంధం ఉన్న పుణ్య క్షేత్రాలను సందర్శిస్తున్నారు.



వివరాలు 2లో..

## త్వరలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కేంద్రం..

# అసలు ఏమిటీ బడ్జెట్?

- ఎన్నికల సంవత్సరంలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కేంద్రం
- ప్రస్తుత బడ్జెట్‌కు మార్చి 31 వరకే చెల్లుబాటు
- కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ మధ్యంతర బడ్జెట్‌కు పార్లమెంటు అనుమతి
- భారీ పథకాలు, పన్ను మార్పులకు దూరంగా మధ్యంతర బడ్జెట్




వివరాలు 2లో..



## తగ్గేదే లే... లోక్ సభ ఎన్నికల బరిలో బర్రెలక్క

- బర్రెలక్కగా పాప్యులరైన శిరీష
- అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నుంచి పోటీ
- ఓటమిపాలైన వైనం
- ఎంపీ ఎన్నికల్లో నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తానని వెల్లడి

వివరాలు 2లో..

# 'మూసీ'పై అద్భుత డిజైన్లు రూపొందించండి

## హైదరాబాద్‌కు టెస్లా?

### చైనా ఆటోమొబైల్ దిగ్గజం బీవైడీ కూడా!

- పెట్టుబడులపై ఈ రెండు సంస్థల ఆసక్తి
- వాటితో నిరంతర సంప్రదింపుల్లో ఉన్నాం
- యూకేలోని తెలంగాణవారికి హెల్ప్‌లైన్
- లండన్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్
- దుబాయ్‌లో ప్లానర్లు, డిజైనర్లను కోరిన సీఎం
- 70 సంస్థలతో అర్ధరాత్రి వరకు చర్చలు



**సీకే న్యూస్ హైదరాబాద్ :** విద్యుత్తు వాహనాల తయారీ రంగంలో దిగ్గజ సంస్థలు టెస్లా, బీవైడీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ప్లాంట్లు నెలకొల్పేందుకు వీటితో నిరంతరం

వివరాలు 2లో..

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజి తరువాయి

చొరువ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆరాంకో సంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశాలపై చర్చలు జరిపారు. ఆ సంస్థ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అన్ని రకాల మద్ధతిస్తామని హామీ ఇచ్చారు. అరాంకో కంపెనీ రసాయనాలు, ఇంధన రంగాలకు సంబంధించి అంతర్జాతీయంగా దిగ్గజ సంస్థగా పేరుపొందింది. అలాగే, ఆల్ షరీఫ్ గ్రూప్ హోల్డింగ్స్ సంస్థ సీఈవో ఆల్ షరీఫ్ నవాబ్ బిన్ ఫైజ్ బిన్ అబ్దుల్ హకీమ్, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఇంజనీర్ సులైమన్ కే తో సమావేశమయ్యి పెట్టుబడులపై మాట్లాడారు. ఈ సంస్థ విద్యుత్తు, హాస్పెటాలిటీ, రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, ఆవిష్కరణ రంగంలో అగ్రగామిగా ఉంది. కాగా, ప్రముఖ ఇన్వెస్ట్ మెంట్ కంపెనీ సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో, జెడ్డా ఛాంబర్స్ తో, ఆహార ఉత్పత్తుల దిగ్గజ సంస్థ అయిన సవోలా గ్రూప్ సీఈవో వలీద్ ఫతానాతో, సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సీఈవో, బోర్డ్ సభ్యులతో పెట్రోమిన్ కార్పోరేషన్ ప్రతినిధులతో, బట్టర్జీ హోల్డింగ్ కంపెనీ చైర్మన్ మాజెన్ బెట్టర్జీతో మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి గానూ ఉన్న అనువైన పరిస్థితుల గురించి మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాల వంటి విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో నిరంతర విద్యుత్తు సరఫరా,



పుష్కలమైన నీటి లభ్యత, నాణ్యమైన మానవ వనరులు, మంచి మౌలిక సదుపాయాలు, మెరుగైన కనెక్టివిటీ ఉన్నాయని మంత్రి చెప్పారు. కాగా, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఆసక్తి కనబర్చాయి. అనేక సంస్థలు సానుకూలంగా స్పందించాయి. మంత్రి శ్రీధర్ బాబు వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి ఉన్నారు.

# 'మూసీ'పై అద్భుత డిజైన్లు రూపొందించండి

- మొదటి పేజి తరువాయి

సంప్రదింపుల్లో ఉన్నామని పేర్కొన్నారు. ఈ సంస్థలు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. చర్చలు ఏ దశలో ఉన్నది? ఒప్పందం విలువ ఎంత? అనేది ఆయన వెల్లడించలేదు. తమ ప్రభుత్వం కొత్త ఇంధన విధానాన్ని తీసుకురానున్నట్లు మాత్రం వివరించారు. యూకే రాజధాని లండన్‌లోని భారత హై కమిషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు. ఫార్మా, వైద్య ఉపకరణాలు, ఐటీ, ఏరో స్పేస్, డేటా సైన్స్ తదితర రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. శస్త్రచికిత్సలకు సుదీర్ఘ సమయం నిరీక్షించాల్సి వచ్చే యూకే తదితర దేశాలను దృష్టిలోపెట్టుకుని మెడికల్ టూరిజం అభివృద్ధిపై శ్రద్ధ చూపుతామన్నారు. కాగా, అమెరికాకు చెందిన టెస్లా భారత మార్కెట్‌లోకి వచ్చేందుకు రెండేళ్లుగా పలు ప్రయత్నాలు చేస్తోంది. ఇక గత ఏడాది జూలైలో హైదరాబాద్‌లో ప్లాంట్ స్థాపిస్తామన్న బీవైడీ (బిల్డ్ యువర్ డ్రీమ్) ప్రతిపాదనకు కేంద్రం అంగీకరించలేదు. మరోవైపు హై కమిషన్‌లో సమావేశానికి ముందు సీఎం రేవంత్ బ్రిటన్ పార్లమెంటేరియన్లు, వాణిజ్యవేత్తలు, భారత సంతతికి చెందిన వ్యక్తులతో భేటీ అయ్యారు. తెలంగాణ మూలాలున్న మహిళా కౌన్సిలర్ ఒకరు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను కీలక ప్రశ్న అడిగారు. తెలంగాణ నుంచి వచ్చి యూకేలో హింసకు గురైన వ్యక్తులకు, దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే వారి మృతదేహాన్ని స్వదేశం తరలించేందుకు బాధిత కుటుంబాలకు ఏమైనా సాయం చేసే ఉద్దేశం మీ ప్రభుత్వానికి ఉందా? అని అడిగారు. దీనిపై రేవంత్ స్పందిస్తూ ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు ఆదుకునేలా హెల్ప్ లైన్ లేదా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికులకు ఇలానే హెల్ప్‌లైన్ ఉన్న సంగతిని ప్రస్తావించారు. కాగా, తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కట్టుబడి ఉందని.. ఎన్నికల సమయంలోనే కాక, ప్రతి రోజూ ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా పనిచేస్తామని రేవంత్ తెలిపారు.

**మూసీ పునరుద్ధరణతో అద్భుత హైదరాబాద్**

ప్రపంచంలోని చారిత్రాత్మక నగరాలన్నీ నీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయని, నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లండన్ నుంచి బయల్దేరిన సీఎం ఆదివారం దుబాయ్‌లోని వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించారు. ఓ ఆకాశ హార్మ్యం పైకి వెళ్లి ఏరియల్ వ్యూ కనిపించేలా ఉన్న వాటర్ ఫ్రంట్ అందాలను తిలకించారు. ప్రపంచస్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లతో భేటీ అయ్యారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న మూసీ రివర్ ప్రాజెక్టుకు అపురూపమైన డిజైన్లు, నమూనాలు రూపొందించాలని వారిని కోరారు. 56కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్ ఫ్రంట్, గ్రీన్ అర్బన్ పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణ డిజైన్లు, అభివృద్ధి నమూనాలు, అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో చర్చలు జరిపారు. దాదాపు 70సంస్థలతో సంప్రదింపులు జరపగా.. అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి, మూసీ ప్రాజెక్టుపై ఆసక్తి ప్రదర్శించాయి. హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్‌ను నిర్మించేందుకు దేశ విదేశాల్లోని వివిధ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రతినిధి బృందం అధ్యయనం చేస్తోంది. ఇప్పటికే లండన్‌లోని థేమ్స్ రివర్ ఫ్రంట్‌ను సందర్శించగా, తాజాగా దుబాయ్ వాటర్ ఫ్రంట్‌ను సందర్శించింది.

**ఏడు రోజులు బిజీబిజీ..**

సీఎం రేవంత్ ఏడు రోజుల విదేశీ పర్యటనలో బిజీబిజీగా గడిపారు. ఈ నెల 15న స్విట్జర్లాండ్‌లోని దావోస‌లో ప్రారంభమైన 54వ ప్రపంచ ఆర్థిక సదస్సుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి హాజరయ్యారు. పలు కంపెనీలతో చర్చించి, వారిని ఒప్పించి రాష్ట్రానికి దాదాపు రూ.40వేల కోట్లకుపైగా పెట్టుబడులను రాబట్టారు. ఇతర దేశాల నుంచి వచ్చిన పలువురు ప్రముఖులతో పలు అంశాలపై చర్చించారు. ఈ నెల 18న లండన్ వెళ్లారు. పలు ప్రముఖ కంపెనీల వ్యవస్థాపకులు, కొందరు సీఈవోలతో భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణమై ఆదివారం దుబాయ్‌కు చేరుకున్న సీఎం.. మూసీ అభివృద్ధిపై చర్చించారు. విదేశీ పర్యటనలో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవల్‌పమెంట్ అ?థారిటీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్‌రెడ్డి, మూసీ రివర్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ ఎండీ అమ్రపాలి పాల్గొన్నారు. సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం దుబాయ్‌లో ఆదివారం అర్ధరాత్రి వరకు చర్చలు కొనసాగించింది. సోమవారం ఉదయం సీఎం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

# అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ నేడే

- మొదటి పేజి తరువాయి

అయోధ్యలో నిర్మిస్తున్నరామమందిర నిర్మాణానికి ఇప్పటి వరకూ రూ.1,100 కోట్లకు పైగా ఖర్చయిందని, మిగిలిన పనులు పూర్తి చేయడానికి మరో రూ.300 కోట్లు అవసరమవుతాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. పాత రామ్‌లల్లా విగ్రహం ఐదారు అంగుళాలు మాత్రమే ఎత్తు ఉండటంతో 25-30 అడుగుల దూరం నుంచి దర్శించుకోవడానికి భక్తులకు సాధ్యం కాదని.. అందుకే పెద్ద విగ్రహం ప్రతిష్ఠిస్తున్నామని ఆయన వివరించారు.

**రామమందిరం ప్రత్యేకతలు ఇవీ...**

సంప్రదాయ నాగరా శైలిలో రామమందిరం నిర్మితమవుతోంది. ఈ మందిరం పొడవు 380 అడుగులు, వెడల్పు 250 అడుగులు, ఎత్తు 161 అడుగులు.

మూడు అంతస్తులుగా ఉండే రామమందిరంలో ఒక్కో అంతస్తు 20అడుగుల ఎత్తు ఉంటుంది. ఈ ఆలయంలో 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉన్నాయి.

మొదటి అంతస్తులో శ్రీరామ దర్బార్ ఉంటుంది. ఇక్కడ మొత్తం ఐదు (నృత్య, రంగ్, సభా, ప్రార్థనా, కీర్తనా) మండపాలు ఉంటాయి.

తూర్పువైపు ఉన్న సింహద్వారం నుంచి భక్తులు 32 మెట్లు ఎక్కి ఆలయం లోపలికి ప్రవేశిస్తారు.

మందిరం చుట్టూ 732 మీటర్ల పొడవు, 14 అడుగుల వెడల్పుతో దీర్ఘచతురస్రాకారంలో భారీ ప్రహరీని నిర్మించారు.

ఈ ప్రహరీ 4 మూలల్లో సూర్యుడు, దేవీ భగవతి, వినాయకుడు, శివుడి మందిరాలు ఉన్నాయి. ఉత్తర భాగంలో అన్నపూర్ణా దేవి, దక్షిణ భాగంలో హనుమాన్ గుడి ఉన్నాయి.

**అయోధ్య కాషాయమయం**

ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో ఇళ్లు, భవనాలు, దుకాణాలు.. అన్నింటిపైనా కాషాయ జెండాల రెపరెపలతో అయోధ్య నగరమంతా కాషాయమయంగా కనిపిస్తోంది. భక్తులు అయోధ్య వీధుల్లో కాలినడకన, గుర్రాలపై ప్రయాణిస్తూ కూడా జెండాలు ఊపుతూ ఉత్సాహంగా వెళ్తున్నారు. కొన్నిరోజులుగా కాషాయ జెండాల అమ్మకాలు అనేక రెట్లు పెరిగిపోయాయి.

# త్వరలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కేంద్రం.. అసలు ఏమిటీ బడ్జెట్?

ఏప్రిల్-మే నెలల్లో దేశంలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. లోకసభ ఎన్నికలు జరిగే సంవత్సరంలో ప్రభుత్వాలు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడతాయి. ప్రస్తుత బడ్జెట్ ఈ ఏడాది మార్చి 31 వరకే చెల్లుబాటు కావడంతో తదుపరి జరిపే ఖర్చులకు నిధుల సేకరణ కోసం పార్లమెంటు అనుమతి తప్పనిసరి. దీంతో, ప్రభుత్వాలు ఎన్నికల సంవత్సరంలో మధ్యంతర బడ్జెట్‌పై పార్లమెంటు అనుమతి తీసుకుంటాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక సాధారణ బడ్జెట్ ప్రవేశపెడుతుంది. సాధారణ బడ్జెట్ వలెనే మధ్యంతర బడ్జెట్‌లో కూడా ఖర్చులు, ఆదాయం, ఆర్థికలోటు, ఆర్థిక రంగ స్థితిగతులకు సంబంధించిన అంచనాలు ఉంటాయి. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక అంచనాలు కూడా పొందుపరుస్తారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, మధ్యంతర బడ్జెట్‌లో ఓటర్లను ప్రభావితం చేసేలా పథకాలు ప్రకటించకూడదు. దీంతో ప్రభుత్వాలు ఈ బడ్జెట్‌లో భారీ విధానపరమైన మార్పులను ప్రతిపాదించవు. పన్నుల్లో కూడా పెద్దగా మార్పులు చేర్పులు చేయవు. అయితే, పన్ను విధానానికి చిన్న చిన్న సవరణలు చేయచ్చు. 2019 నాటి లోక్‌సభ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం ఉద్యోగులకు ఊరటనిస్తూ టాక్స్ డిడక్షన్ పరిమితిని పెంచింది. సాధారణ బడ్జెట్‌కు ముందు ప్రభుత్వాలు పార్లమెంటులో ఆర్థిక సర్వే ప్రవేశపెట్టడం ఆనవాయితీ. అయితే, మధ్యంతర బడ్జెట్ విషయంలో మాత్రం ఈ ఆనవాయితీకి మినహాయింపు ఉంటుంది.

# రామ సేతు తీరంలో ప్రధాని మోదీ..

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం దక్షిణ భారత దేశంలో పర్యటిస్తున్న ప్రధాని.. ఆదివారం ధనుష్కోడిలోని అరిచల్ మునై పాయింట్ ను సందర్శించారు. రామ సేతు తీరంలో ప్రాణాయామంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి కోదండ రాముడిని దర్శించుకున్నారు. వానరసేనతో కలిసి శ్రీరాముడు లంకను చేరేందుకు ధనుష్కోడి తీరానికి వచ్చినట్లు, సముద్రం దాటేందుకు రాళ్లతో వంతెన నిర్మించినట్లు రామాయణ గాథలో వివరించిన విషయం తెలిసిందే. రామ సేతుగా వ్యవహరించే ఈ వంతెన ఆనవాళ్లు ఇప్పటికీ సముద్రంలో కనిపిస్తాయి. అంతకుముందు ప్రధాని మోదీ శనివారం శ్రీరంగంలోని రంగనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆపై రామేశ్వరం వెళ్లిన ప్రధాని అక్కడి ఆలయంలోని పవిత్ర తీర్థాల్లో పుణ్య స్నానం ఆచరించారు. ప్రతీ తీర్థం దగ్గర ప్రధాని పుణ్య స్నానం చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అక్కడే సాగర స్నానం చేసిన మోదీ.. స్వయంగా శ్రీరాముడు ప్రతిష్ఠించాడని చెప్పే రామేశ్వర లింగానికి పూజలు చేశారు.

# తగ్గేదే లే... లోక్ సభ ఎన్నికల బరిలో బర్రెలక్క

:ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బర్రెలక్క(శిరీష) పేరు మార్మోగింది. అలాగని ఆమె రాజకీయ నేత కాదు... ఓ యూట్యూబ్ వీడియోతో ఎంతో పాప్యులారిటీ సంపాదించుకుని, బర్రెలక్కగా ఫేమస్ అయింది. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి సంచలనం సృష్టించింది. తాను నిరుద్యోగుల ప్రతినిధినంటూ ప్రజల్లోకి వెళ్లింది. ఎన్నికల్లో బర్రెలక్క ఓటమిపాలైనప్పటికీ, ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది.

ఇక అసలు విషయానికొస్తే... అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ బర్రెలక్క తగ్గేదే లే అంటోంది. త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల్లోనూ పోటీ చేస్తానని సమరోత్సాహం ప్రదర్శిస్తోంది. తాజాగా మీడియాతో మాట్లాడిన బర్రెలక్క... లోక్ సభ ఎన్నికల్లో నాగర్ కర్నూలు స్థానం నుంచి పోటీ చేస్తానని వెల్లడించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశాక, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనగలిగే ధైర్యం వచ్చిందని తెలిపింది. అసెంబ్లీ ఎన్నికలు తనను మరింత దృఢంగా మార్చాయని పేర్కొంది. ఓటుకు నోటు అనే విధానాన్ని రూపు మాపడంపై కృషి చేస్తానని, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తానని బర్రెలక్క చెప్పింది.

# మందనపల్లిలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నూతన కమిటీ



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21 :**మండలంలోని మందనపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ టీ ఎస్ నూతన గ్రామస్థాయి కమిటీని ఆదివారం మండల అధ్యక్షులు భైరపాక సురేష్ అధ్యక్షతన కమిటీని వేసి మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం కమిటీని వేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భైరపాక నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులు సంగి స్వామి మాదిగ, హాజరయ్యారు. అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా జంగా జానయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులుగా పంగ లక్ష్మి నరసయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా సుంచు భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జంగా సుదర్శన్ మాదిగ, కార్యదర్శిగా పంగ శ్రీధర్ మాదిగ,కోశాధికారిగా పంగ కరుణాకర్ మాదిగ, యువసేన గ్రామ శాఖ అధ్యక్షులుగా చిరుమర్తి ప్రశాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా దత్తారపు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శిగా సుంచు రాములు మాదిగ, ఎన్నికైనట్లు తెలిపారు కార్యక్రమంలో యువసేన నాయకులు ముద్దెపాక కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పంగ దశరథ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ కెనాల్ ను పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే



**సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 21 :**దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో నేడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కొండపోచమ్మ నుండి శంకరంపేట వెళ్లే కెనాల్ ను పరిశీలించారు అలాగే మల్లన్న సాగర్ నుండి రామాయంపేట వెళ్లే కెనాల్ ను కూడ పరిశీలించారు తాను మాట్లాడుతు
రైతులు మిపైనా ఉన్న నమకని వామ్ము చేయకుండా చూడాలని వారు కోరారు ఏమైనా కోపం ఉంటే మా పైనా (బిఅర్ఎస్ )పార్టీ పైన చూపిచండీ కానీ రైతుల పొట్ట కొట్టే ప్రయత్నం ప్రభుత్వము చెయ్యవద్దు అని ఎమ్మెల్యే అన్నారు,
మరియు దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీళ్లు అందేలా చూడాలని ,ఈ మల్లన సాగర్ ను కెనాల్ ను గత ప్రభుత్వం మే నిర్మించడం జరిగింది అని,
ఇప్పుడు ప్రజలు మరియు రైతులు,నీళ్లు, కరెంట్ వస్తాయో రావో అన్న అయోమయం లో ఉన్నారని, దీనికి ప్రభుత్వం నీళ్లు లేవు అన్న సాకు తో రైతులకు నీరు ఇవ్వకుండా చూడాలని ప్రయత్నం చేస్తున్నారని,ఇప్పుడు రైతుల పొలాలు ఎండి పోయే ప్రమాదం,పరిస్తితిలో ఉన్నాయి అని వెంటనే రైతులకు నీళ్లు విడుదల చెయ్యాలిని ప్రభుత్వంన్నీ అన్నారు,తాను దుబ్బాక ప్రాంత ఎమ్మెల్యేగా ఉన్నందుకు రైతులకు నీళ్ళు ఇవ్వకుంటే ప్రభుత్వం పైన తప్పకుండా పోరాటం చేస్తాఅని అన్నారు ,ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులకు తొందరగా పనులు పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా సాగుకు పొలాలకు నీళ్లు అందించాలనీఅధికారులను ఆదేశించిచారు ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ అధికారులు,దుబ్బాక బిఆర్ఎస్ సినియర్ నాయకులు, వివిధ మండల నాయకులు కార్యకర్తలు,1 తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎర్పాటు చేసిన పింగల్ అన్న సేవాదల్ ....







**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21**
బీ బీ నగర్ మండలం వెంకిర్యాల గ్రామానికీ చెందిన యువత అంతా ఏకమై ప్రతియేటా నిర్వహించే క్రికెట్ వెంకిర్యాల ప్రిమియర్ లీగ్ ఈ సంవత్సరం సీసన్ -5 ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగుతుండగా,ఈరొజు పింగల్ అన్న సేవాదల్ సేవాదల్ ఆధ్వరంలో క్రికెట్ క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎర్పాటు చెయ్యడం జరిగింది ..ఈ సందర్భంగా పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ .మోయిన్ మాట్లడుతూ...గ్రామాలలో నిర్వహిస్తున్న క్రీడల వల్ల యువతలో క్రీడాస్ఫూర్తిని నింపడంతోపాటు ,వాటిలో ఐక్యమత్యాన్ని పెంపొందించి ,జీవితంలొ గెలుపోటములను సమానంగా స్వీకరించి ,వారి ఉన్నంత లక్ష్యాలను చేరడానికి కావలసిన మనోసంకల్పాన్ని కల్పింస్తుంది అని తెలిపారు ...ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ ,బి అర్ ఎస్ యూత్ బిబినగర్ మండల అద్యక్షులు ఎలుగల నరేందర్ ,తుమ్మల నరసింహ రెడ్డి ,ఆర్గనైజర్స్ వెంకటేష్ గౌడ్ మహేష్ గౌడ సుమన్ రెడ్డి శివ పోతనగారి టి. లింగం టి. సురేష్ విజయ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ ,సిఎచ్ సురేష్ ,ఆఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 23న భువనగిరి లో వక్ఫ్ భూముల సమస్యలపై జిల్లా స్థాయి చర్చా గోష్టి ని జయప్రదం చేయండి

- ఎంఏ ఇక్బాల్ఆవాజ్ జిల్లా అధ్యక్షులు
- షేక్ లతీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు..




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21 :**ఈనెల 23న భువనగిరి పట్టణంలో దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను పరిరక్షించాలని జిల్లా వ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న భూముల రక్షణ కోసం రాజకీయ పార్టీలు సామాజిక సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా చర్చ గోష్టి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లాలో గల వక్ఫ్ భూములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన భూములు అన్యాకాంతమవుతున్నాయని ఎంతో విలువైన ఈ భూములను కాపాడడంలో జిల్లా ధికారులు వైఫల్యం చెందుతున్నారని వారు అన్నారు.ఇప్పటికైనా ఈ భూముల ఆక్రమణలను నియంత్రించి వక్ఫ్ భూమిని కాపాడాలని జిల్లాలో ఉన్న అన్నిఈనెల 23న భువనగిరి లో వక్ఫ్ భూముల సమస్యలపై ఆవాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చర్చా గోష్టి ని జయప్రదం చేయంయడి.ఎంఏ ఇక్బాల్ఆవాజ్ జిల్లా అధ్యక్షులు,షేక్ లతీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ..ఈ నెల 23న భువనగిరి పట్టణంలో దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూతములను పరిరక్షించాలని జిల్లా వ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న భూముల రక్షణ కోసం రాజకీయ పార్టీలు సామాజిక సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా చర్చ గోష్టి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లాలో గల వక్ఫ్ భూములపై పర్యవేక్షణ లేకపోవడం వలన భూములు అన్యాకాంతమవుతున్నాయని ఎంతో విలువైన ఈ భూములను కాపాడడంలో జిల్లా అధికారులు వైఫల్యం చెందుతున్నారని వారు అన్నారు.ఇప్పటికైనా ఈ భూముల ఆక్రమణలను నియంత్రించి వక్ఫ్ భూమిని కాపాడాలని జిల్లాలో ఉన్న అన్ని వక్స్ భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ముస్లింలలో ఉన్న పేదల అభ్యున్నతి కోసం వారి సామాజిక అవసరాల కోసం ఈ భూములు ఉపయోగించాలని అన్నారు.ఈ భూముల పరిరక్షణ కోసం నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం భూముల పరిరక్షణ కోసం విధి విధానాలను రూపొందించి జిల్లా స్థాయిలో రాజకీయ పక్షాలు మైనార్టీల పెద్దలతో జిల్లా స్థాయి యంత్రాంగం చర్చ గోష్టి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఈరోజు దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ముక్తార్ హుస్సేన్ మహమ్మద్ ఆఫర్ ఎండి జలాల్ యూసుఫ్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని ముస్లింలలో ఉన్న పేదల అభ్యున్నతి కోసం వారి సామాజిక అవసరాల కోసం ఈ భూముల పరిరక్షణ కోసం విధి విధానాలను రూపొందించి జిల్లా స్థాయిలో రాజకీయ పక్షాలు మైనార్టీల పెద్దలతో జిల్లా స్థాయి చర్చ గోష్టి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆదివారం రోజున దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ముక్తార్ హుస్సేన్ మహమ్మద్ ఆఫర్ ఎండి జలాల్ యూసుఫ్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు


# ఆర్టీఐ యాక్ట్ ను పాఠ్యాంశం లో చేర్చాలి





- కొడారి వెంకటేష్. సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21 :**అవినీతి రహిత సమాజం కోసం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచార హక్కు చట్టం -2005 ను పాఠ్యాంశం లో చేర్చి,విద్యార్థులకు భోదించాలని సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యంలో సమాచార హక్కు చట్టం -2005 పై జరిగిన రెండు రోజుల శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో 4,8,10 వ తరగతుల్లో సమాచార హక్కు చట్టం-2005 పాఠ్యాంశం గా ఉండేదని, గత ప్రభుత్వం అట్టి పాఠ్యాంశాలను తొలగించి, రాష్ట్ర కమిషనర్ల ను పూర్తిస్థాయిలో నియమించక చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు.ఇటీవల నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం ను పాఠ్యాంశం లో చేర్చాలని, జోనల్ వారిగా సమాచార కమిషనర్ల ను నియమించాలని ఆయన కోరారు. విద్యార్థి దశ నుండే చట్టంపై అవగాహన ఉంటే, భవిష్యత్తులో అవినీతి రహిత, ఉత్తమ సమాజం ఏర్పాటు జరుగుతుందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్టీఐ ఆక్టివిస్ట్ కావడంతో సమాచార హక్కు చట్టం క్షేత్ర స్థాయిలో ప్రచారం జరుగుతోందని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.జనవరి 19,20 తేదీలలో ప్రభుత్వ అధికారులకు, సివిల్ సొసైటీ ఆర్గనైజర్ లకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సమాచార హక్కు చట్టం -2005 పై శిక్షణా తరగతులను నిర్వహించి, చట్టం పై మరింత విజ్ఞానాన్ని అందించి, సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ. ఎస్. రామచంద్ర, సీనియర్ ఫ్యాకల్టీలు శ్రీనివాస్ మాధవ్, కే. సౌమ్యా రాణి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# నల్ల గుంత తీశారు సారిచేయడం మరిచారు

- వేములనర్వ గ్రామ పంచాయతీ లోని %ంఎ% వార్డ్ లో పట్టించుకోని పాలక వర్గం



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 21:(సి కే న్యూస్ )**షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలంలోని వేములనర్వ గ్రామ %ంఎ% వార్డ్ లో పైప్ లైన్ రీపేర్ కోసం తొవ్విన గుంతలో మురికి నీరు చేరి కాలని నివాసులకు వెళుతున్న పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది పాలకవర్గం ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కాలనీవాసుల సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# మాదాపురం గ్రామంలో ఉచిత వైద్య మరియు న్యాయ సలహా శిబిరం ప్రారంభోత్సవం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మాందాపురం గ్రామంలో ఉచిత వైద్యం మరియు న్యాయ సలహా శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పల్లె పల్లెకు వైద్య శిబిరం చావా ఫౌండేషన్ సౌజన్యంతో 104వ ఉచిత వైద్య శిబిరం డాక్టరు సిహెచ్ రామకృష్ణ డాక్టరు ఆశ్లేష సద్గుణంతో సమాజానికి సేవ చేయాలని ఆలోచనతో ఈరోజు మందపురం గ్రామంలో ఉచిత వైద్య న్యాయ సలహా శిబిరం ఏర్పాటు చేయడం వారికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపినారు.

ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి సభ్యులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి జడ్పిటిసి మరియు ఎంపీపీ మండల నాయకులు ఎక్స్ జెడ్పిటిసి కుసంగి రాములు ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ ఉపాధ్యక్షులు బాబు ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు గ్రామ పెద్దలుపాల్గొని వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వము అదుకుంటుంది.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి కిష్టపరు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ బంధువు సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం అనేక మంది యువకులు బలిదానము వలన తెలంగాణ తెచ్చుకున్నామని ఆనాడు తెలంగాణ కోసమే పోరాడిన ఉద్యమకారులను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని సందేహము పడవద్దని ఈ సందర్భంగా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు చీమ శ్రీనివాస్ జిల్లా నాయకులు సిలువూరి సత్తిరెడ్డి. వలిగొండ మండలం ఉద్యమకారుల కమిటీ సభ్యులు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు అందరూ ఈ సమావేశానికి హాజరైనారు ఈ సమావేశానికి వచ్చిన ఉద్యమకారులకు అన్నదానం ఏర్పాటు చేసినారు.


# మాదాపురం గ్రామంలో ఉచిత వైద్య మరియు న్యాయ సలహా శిబిరం ప్రారంభోత్సవం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మాందాపురం గ్రామంలో ఉచిత వైద్యం మరియు న్యాయ సలహా శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పల్లె పల్లెకు వైద్య శిబిరం చావా ఫౌండేషన్ సౌజన్యంతో 104వ ఉచిత వైద్య శిబిరం డాక్టరు సిహెచ్ రామకృష్ణ డాక్టరు ఆశ్లేష సద్గుణంతో సమాజానికి సేవ చేయాలని ఆలోచనతో ఈరోజు మందపురం గ్రామంలో ఉచిత వైద్య న్యాయ సలహా శిబిరం ఏర్పాటు చేయడం వారికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపినారు.

ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి సభ్యులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి జడ్పిటిసి మరియు ఎంపీపీ మండల నాయకులు ఎక్స్ జెడ్పిటిసి కుసంగి రాములు ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ ఉపాధ్యక్షులు బాబు ఉప సర్పంచ్ వార్డు నెంబర్లు గ్రామ పెద్దలుపాల్గొని వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.




# విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలి....





- ఆర్మీ అధికారి నాయక్ సుబేదార్ సందీప్ జాదవ్

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21:** విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారి నాయక్ సుబేదార్ సందీప్ జాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు,పోచన్నపేట మరియు దేవరుప్పల ఉన్నత పాఠశాలల కాడెట్లకు పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎన్ సి సి 'ఏ' సర్టిఫికెట్ పరీక్ష లనునిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ..క్రమ శిక్షణ, జాతీయ సమైక్యత,నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాట అవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగు తుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. రెండు సంవత్సరాల శిక్షణ అనంతరం నిర్వహిస్తున్న ఈ పరీక్షకు సంబంధించి కాడెట్లను, వారి వివరాలను పరీక్షించిన అనంతరం విద్యార్థులకు శారీరక,రాత పరీక్షలో పరీక్షలు నిర్వహించారు. ఈ సైనిక విభాగానికి సంబంధించిడ్రిల్,పరేడ్,వెపన్ ట్రైనింగ్,మ్యాప్ రీడింగ్,హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత,సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాత పరీక్ష నిర్వహించారు. శారీరక విభాగంలో 93 మంది విద్యార్థులకు వారి వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని పరీక్షించారు. 45 మంది బాలికలు 48 మంది బాలురు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలు స్థానిక ఎన్సిసి అధికారులు దూడల వెంకటేష్, బాలారెడ్డి, కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్,వరంగల్ అధికారులు హవల్దార్ విజయ్ బర్దార్,సీనియర్ కాడెట్లు భాను,శ్రీజశ్విని, శివకృష్ణ,గౌతమ్,అఖిల, వినీల్,బాల సాహిత్, ఝాన్సీబాయి తదితరులు పాల్గొన్నారు

## లెనిన్ చిత్రపఠం వద్ద నివాళు లర్పిస్తున్న నాయకులు.

- లెనిన్ పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి ఆదర్శం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.
- శేషగిరిభవన్లో ఘనంగా లెనిన్ శత వర్ధంతి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21:** కొత్తగూడెం : లెనిన్ అందించిన పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి, నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పేర్కొన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ శత వర్ధంతిని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నూరేళ్ళ కిందట అస్తమించిన లెనిన్ మార్క్స్ సిద్ధాంతాన్ని మరింత అధునీకరించడమేకాక అమలు చేసి తొలి విప్లవం తీసుకువచ్చిన ధీశాలి అని, మార్క్స్, ఏంగిల్స్ బోధనలను తన కాలానికి అనుగుణంగా సంపన్నం చేయడమేకాక ప్రపంచపు తొలి సామ్యవాద దుర్గంగా సోవియట్ యూనియన్ను స్థాపించిన వ్యూహకర్త, మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. బహుముఖ ప్రజ్ఞ, అపార అధ్యయనం, నిశితమైన సైద్ధాంతిక రచనలు అయన సొంతమని, ప్రజలకే అధికారం అందించడం, వారితో మమేకం కావడం లెనిన్ ప్రధాన సూత్రంగా పాటించి విజయం సాధించాడన్నారు. అవకాశవాద పోకడలపై పోరాటం, ఆశయాల పట్ల అవగాహన, ఆచరణలో అప్రమత్తత లెనిన్ మార్గమని పేర్కొన్నారు. దోపిడి రాజ్యాలకు ప్రత్యామ్నాయంగా శ్రామిక రాజ్యానికి అంకురార్పణ చేసిన అనితర సాధ్యుడు, మార్క్సిస్టు సిద్ధాంత సారాన్ని, చరిత్ర గమనాన్ని సవ్యంగా అర్థం చేసుకొని ఖచ్చితమైన సైద్ధాంతిక రాజకీయ వ్యూహాలను అనుసరించగలిగిన అగ్రగన్యుడు లెనిన్ అని అన్నారు. పేద, కార్మిక, కర్షకులకోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సోరాడిన నాటి అమరుల ఆశయాల స్ఫూర్తతో కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రస్తుత పాలకులపై పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీ నారాయణ, జాహెద్, రాము, లింగేశ్, బాజోజు రవి, జె శ్రీను, రాజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల క్రికెట్ పోటీలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా ఆదివారంనాడు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయమూర్తుల క్రికెట్ పోటీలు రుద్రంపూర్ లోని సింగరేణి కాలరీస్ వారి ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా ప్రాంగణం, పాలలచమ్మ గ్రౌండ్ లో జయప్రదంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలను కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ బౌలింగ్ చేయగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.

పోటీలు ప్రారంభానికి ముందు జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పటేల్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం వారు క్రీడలను ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉన్నారని, ఫ్లడ్ లైట్లతో కూడిన గ్రౌండ్స్ నందు డే అండ్ నైట్ మ్యాచ్ లను కూడా ఆడుటకు వీలుగా ఉన్న ప్రాంగణాన్ని బార్ అసోసియేషన్ క్రీడలకు అనుమతించినందుకు, కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్రికెట్ ఆడటకు కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేసినందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి. భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా యాక్టింగ్ జనరల్ మేనేజర్ బి. రవీందర్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, గౌతంఖని ఓపెన్ కాస్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.వి. మధుకర్ డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం. శ్రావణ్ కుమార్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, మాజీ అధ్యక్షుడు అనుబ్రోలు రాం ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాధాకృష్ణ మూర్తి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్స్ సాధించిన టేకులపల్లి గురుకుల విద్యార్థినిలు

**ఖమ్మం,జనవరి 21సీ కే న్యూస్:** ఖమ్మం జిల్లా మధిరలో స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ఖమ్మం టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్ 14 నందు పి.శ్రీవల్లి,అండర్ 13 బి.దివ్య 2 గోల్డ్ మెడల్స్ అలాగే టి.పుణ్యశ్రీ,వి. వర్షిత లు2 సిల్వర్ మెడల్ లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను,కరాటే మాస్టర్ రామకృష్ణను ప్రిన్సిపాల్ మైథిలి,వైస్ ప్రిన్సిపాల్ రమేష్,పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల రమణ అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు...




# అగ్ని ప్రమాద బాధితులకు ఇంటి సామాగ్రి వితరణ చేసిన జమాల్ .




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,** అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులు 32 వేల రూపాయల విలువగల సామాగ్రిని జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేశారు. మండలంలోని పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో జనవరి 11వ తేదీన అగ్ని ప్రమాదానికి గురై మడకం సీతయ్య అనే గిరిజనడి ఇల్లు ఖాళీ బుగ్గి అయింది. ఇంట్లో నిత్యాసర సామాగ్రి మంచాలు వంట సామాగ్రి బట్టలు తో సహా కాళీ బూడిద కావడంతో నిలువనీడ లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ బాధిత కుటుంబాన్ని సందర్శించి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులు ఐరన్ పైపులను చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాదిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఆరుబయట పరదాలు కట్టుకొని చలిలో ఉంటున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేసిన ధాన్యం అపరాలు కూడా కాలిపోవడంతో తిండి గింజలు కూడా ఆ కుటుంబానికి కరువైనాయని తెలుసుకొని పెద్ద మనసుతో జమాల్ ఖాన్ వారిని భరోసా కల్పించి చేయూత అందజేశారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ ఇన్చార్జి సుభాని గ్రామ పెద్దలు నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన కంచన పెల్లి గ్రామం శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో ఉచిత వైద్య న్యాయ సలహా శిబిరాన్ని ప్రారంభోత్సవానికి వచ్చిన భోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకొని వారికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన.

కంచన పెల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎమ్మెల్యేకు బునాదిగాని కాలువ మరమ్మతులా కోసం ఫిర్యాదు చేయగా బునాదిగాని కాలువ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని పూర్తి సహకారం అందిస్తానని మాట ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి. యూత్ అధ్యక్షులు జక్క జంగారెడ్డి మండల నాయకులు మరియు జిల్లా నాయకులు డేగల అంజయ్య మన్నెం నారాయణరెడ్డి దొడ్డి బిక్షపతి రవిముకాందారెడ్డి రవి సాయిరం రెడ్డి మన్నెం ప్రభాకర్ రెడ్డి పన్నాల మల్లారెడ్డి ఈరాపాక సుధాకర్ ఏడమ నరసింహారెడ్డి కంచనాపల్లి ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి. జక్క రఘుపతి రెడ్డి పాల్గొన్నారు .

## న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక...

- అధ్యక్షులు .డి.రవి కుమార్,
- ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్,
- కోశాధికారిగా పి. జీవన్ శివ కుమార్ .







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,**
భద్రాచలం: న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో బి ఎస్ ఆర్ గార్డెన్ లో ఆదివారం సమావేశం జరిగింది. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా కె వి ఎస్ శర్మ, అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ అభివృద్ధి కొరకు పలు అంశాలను చర్చించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించారు. న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ . గౌరవ అధ్యక్షులుగా కె వి ఎస్ శర్మ,, గౌరవ సలహాదారుగా కటారి కృష్ణ, పి వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, అధ్యక్షులు డి రవికుమార్, ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్, కోశాధికారిగా పి. జీవన్ శివ కుమార్ లను ఎన్నుకున్నారు. ఎన్నిక కాబడిన కమిటీ ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని నియమించారు. ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజేష్, ఉపాధ్యక్షులుగా ఏ సుధీర్, యాకుబ్ మియా, హనుమంతు, సహాయ కార్యదర్శిగా బి సందీప్, కే నవీన్, సహాయక కోశాధికారి ఎం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఓ సురేష్.కార్యవర్గ సభ్యులు: ఆర్ నాగేశ్వరరావు, కే రాము, బి రంగా, డి సతీష్ బాబు, శేఖర్ రెడ్డి, సాయి బాబు, రాజేంద్రప్రసాద్, సాంబశివ, పాల్గొన్నారు.

## ఓణీలలంకరణ... పంచెకట్టు వేడుకలో పాల్గొన్న ఎంఎల్ఏ పాయం, విజయ్ గాంధీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,**
ఆళ్లపల్లి మండలం- తిర్లాపురం గ్రామ పరిధిలోని వాసం కిరణ్- కావేరి దంపతుల చిన్నారులు తన్వీష్ పంచెకట్టు మరియు జాను ప్రియ ఓణీల అలంకరణ వేడుక కై వారి ఆహ్వానము మేరకు స్థానిక మండల కాంగ్రెస్ కమిటీ వారి నేతృత్వంలో హాజరై చిన్నారులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.
ఈ కార్యక్రమంలో గుండాల- ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోడెం ముత్యమాచారి ,పాయం రామ నరసయ్య -సీనియర్ నాయకులు,పెద్దలు పొంబోయిన ముత్తయ్య -మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు -కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు- యువజన, ఎన్ ఎస్ యు ఐ , అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చైన్ స్నాచర్ ను అరెస్టు చేసిన సత్తుపల్లి పోలీసులు.

• దొంగ నుంచి 54 గ్రాముల బంగారం, బజాజ్ పల్సర్ బైక్ ను స్వాధీనం.




**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** శుక్రవారం సాయంత్రం స్థానిక రింగు రోడ్డు సెంటర్ వద్ద పోలీసు వారు వాహనముల తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదముగా ఉండడం గమనించి నిందితుని అదుపులోకి తీసుకొని విచారించి, అరెస్ట్ చేయడం జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇమ్మడి రాము తండ్రి మల్లేశ్వరరావు, 35 సం॥లు, యాదవ, ప్రైవేట్ జాబ్ , వేంసూర్ రోడ్డు, సత్తుపల్లి లో ఉంటూ స్వగ్రామం లచ్చన్నగూడెం గ్రామం. వేంసూర్ మండలం.

దొంగతనము చేసిన నేరములు వివరములు:-

1) 2023 ఫిబ్రవరి నెలలో ఉదయం సుమారు 6 గంటలు సమయం లో కాకర్లపల్లి గ్రామం వెళ్ళి అక్కడ గ్రామ పంచాయితీ ప్రక్కన ఉన్న కిరాణా షాపు యజమాని అయిన గార్లపాటి పుష్పవతి ఊడ్చుకొంటుండగా నిందితుడు ఆమెని ఒక పేస్టు ఇవ్వమని అడగ్గా ఆమె వెనుకకు తిరిగి షాపులోనికి వెళ్ళు సమయంలో, ఆమె మెడలో ఉన్న నానుత్రాడు ను లాక్కొని మోటార్ సైకిల్ పై సారి పోయినాడు.

2) మళ్ళీ 2023 సం॥ జులై మొదటి వారం లో సత్తుపల్లి లోని తుమ్మూరు రామారావు వీధి లోకి ఒక ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు అయిన జంగాల కనకరత్నం ను గమనించి, మధ్యాహ్నం సుమారు 2 గంటలు సమయంలో ఆమె ఇంటిలోకి వెళ్ళి మీరు ప్రక్క పోర్షన్ ఖాళీగా ఉందని %టూ- లెట్% బోర్డు పెట్టినారు అద్దె ఎంత చెప్తున్నారు అని ఇల్లు చూపించమని అడగి ఆమె తన ఇల్లు చూపించుటకు ఇంట్లోకి నిందితుడ్ని తీసుకొని వెళ్ళగా, ఆమె మెడలో ఉన్న రెండు పెటలా బంగారు గొలుసును చూసి గొలుసు లాక్కొని పారిపోయినాడు.

3) మళ్ళీ 2023 అక్టోబర్ నెలలో మొదటి వారం లో సత్తుపల్లిలో సాయంత్రం 3.30 గంటల సమయం లో రమాకాంత్ గారి హాస్పటల్ రోడ్డులో ఒక ఇంటి వద్ద కరెంటు మోటార్ వద్ద మంటలు వస్తుండగా బొమ్మిరెడ్డి విజయలక్ష్మి అను ఆమె కేకలు పెడుతుండడం చూసి, నిందితుడు అక్కడకు వెళ్ళి అట్టి మంటలను ఆర్పే వేసినట్లు ఆర్పివేసి, ఆమె వెనుకకు తిరిగి అట్టి విషయం ను ఫోన్ లో ఎవరికో చెప్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు చైన్ లాక్కొని తన మోటార్ సైకిల్ పై పారిపోయినాను. స్వాదీనపరచుకున్న సొత్తు వివరములు 20 గ్రాముల బంగారు ముద్ద-1 దాని విలువ .1,00,000/- లక్ష రూపాయలు,34 గ్రాముల బంగారు ముద్ద-1 దాని విలువ ఒక లక్ష 70 వేల రూపాయలు, ఒక బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్-1 దాని విలువ %=೦%.50,000/- మొత్తం స్వాదీన పరచుకున్న సొత్తు విలువ:- %=೦.3,20,000/-

%అని పోలీసు వారు తెలిపినారు .

ఎంతో చాకచక్యంగా దొంగను పట్టుకున్నందుకు కల్లూరు ఏసిపి రామానుజం సీఐ మోహన్ బాబు, ఎస్సై నరేష్, హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్స్ కోటేశ్వరరావు శ్రావణ్ రెడ్డి తదితరుల లను అభినందించినారు.

# మెదక్ జిల్లా జర్నలిస్టుల పోరం నూతన జిల్లా కమిటీ ఎన్నిక



**సి కె న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 21:** మెదక్ జిల్లా టిఎన్జీవో భవన్లో నేడు మాదిగ జర్నలిస్టుల ఫోరం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ దేవరంపల్లి అశోక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి హాజరైనారు, అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ లక్ష్యసాధన కోసం మన నాయకుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో అన్ని అనుబంధ సంఘాలను పునర్నిర్మాణం చేయాలని పిలుపు ఇవ్వడంతోనే ఈ కమిటీ వేయడం జరిగిందని అశోక్ తెలిపారు, జిల్లా అధ్యక్షులుగా, చెవిటి అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎరుపుల గోపాల్, ఉపాధ్యక్షులుగా బస్సునుల్ల అనంతరావు, ప్రభుదాస్, సాయిలు, కోశాధికారిగా, కే సిద్దు, ప్రచార కార్యదర్శిగా బాల సాయి హరి ప్రసాద్, కార్యదర్శులుగా, ప్రసాద్, తూడం పెంటయ్య, ఉషన్న గారి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, విజయ్ కుమార్, ఎరుపుల శివరాజ్, చండి శ్రీనివాస్, మల్లేష్, గుడ్డి విట్టల్, ను ఎన్నుకోవడం జరిగింది

# ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం.....

## రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21:** ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నాడు జిల్లా కలెక్టరేటు కార్యాలయములోని స్టేట్ ఛాంబర్లో ఆయన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ . భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ శాఖల ఇంజనీర్లతో రాయగిరి వద్ద పది ఎకరాల స్థలంలో నిర్మాణం చేపట్టే మల్టీపర్పస్ స్టేడియం, యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని సందర్శించే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తీసుకునే చర్యలపై సమీక్షించారు. 33 కోట్ల 50 లక్షలతో చేపట్టే మల్టీపర్పస్ స్టేడియం సంబంధించి నిర్మాణాలకు సంబంధించిన డిపిఆర్ నాలుగు రోజుల్లో పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా వారితో మాట్లాడుతూ.... సౌత్ ఇండియాలో ఎక్కడా లేని విధంగా భువనగిరిలో మోడల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేస్తామని, రెండు నెలల్లో టెండర్ పనులు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నేషనల్ లెవల్ లో ఏ పోటీలు జరిగినా హైదరాబాదు దగ్గరలో ఇక్కడ నిర్వహించే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భువనగిరి ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు కూడా రెండు మాసాలలో టెండర్ పనులు పూర్తి చేసుకొని భువనగిరి ఖిల్లాను ఒక టూరిజం స్పాట్ గా చేయాలని నిర్ణయం తీసుకున్నామని, కేంద్ర నిధులు సరిపోకపోతే రాష్ట్ర నిధులు వాడుకొంటామని,వంద కోట్లు రిలీజ్ అయ్యాయని తెలిపారు. ఎయిమ్స్ లో వసతులు పెంచడంలో భాగంగా రెండు టవర్స్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇంకా వసతులు పెంచుకుంటామని తెలిపారు. ధర్మారెడ్డికాలువ, బునాదిగాని కాలువ, బస్వాపూర్, ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీకి సంబంధించిన రైతుల ఆందోళనలు పరిష్కరిస్తామని, ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీలో 18 సంవత్సరాలు దాటిని వారిని కూడా చేర్చాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. యాదగిరిగుట్టలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతుల కల్పనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని ఆహ్వానించి తగిన చర్యలు తీసుకుంటామని, నష్టపోయిన వారిని ఆదుకుంటామని తెలిపారు. కొలనుపాకలో 15 కోట్ల ఆర్.అండ్.బి. నిధులతో బ్రిడ్జితో పాటు జైన దేవాలయం దాటే వరకు రోడ్డు వెడల్పు చేస్తామని, కొత్త రోడ్డు వేస్తామని, కొలనుపాక సెంటర్ నుండి జైన దేవాలయం వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తామని, పర్యాటక ప్రాంతంగా నిలుపుతామని, ఈనెల 24న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చి 40 రోజులే అయ్యిందని,తెలంగాణను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని, ప్రతి రోజూ 30 లక్షల నుండి 35 లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణిస్తున్నారని, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సేవలకు పది లక్షలకు పెంచామని తెలిపారు. మిగిలిన నాలుగు గ్యారెంటీలను దశలవారిగా అమలుపరుస్తామని,ఉచితంగా 200 యూనిట్లవిద్యుత్ అందిస్తామని,విద్యుత్ సబ్ స్టేషన్లలో లాగ్ బుక్ లు పెట్టిస్తున్నామని, అలాగే చెప్పని హామీలకు కూడా అమలు చేస్తున్నామని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు అందుబాటులో వుంటారని అన్నారు. భువనగిరి,ఆలేరు నియోజక వర్గాలకు 60 కోట్ల చొప్పున ఆర్.అండ్.బి. నిధుల నుండి బ్రిడ్జి నిర్మాణాలకు కేటాయించడం జరిగిందని, రుద్రవెల్లి బ్రిడ్జి,సంగెం బ్రిడ్జి,బొల్లెపల్లి,అనాజీపురం రోడ్లు శాంక్షన్ అయ్యాయని, భువనగిరి మున్సిపాలిటీ అండర్ డ్రైనేజీ పనులు చేస్తామని తెలిపారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడం జరుగుతుందని,అర్బన్, సెమీ అర్బన్,రూరల్ నిబంధనల ప్రకారం చేపడతామని,సూటబుల్ పరిహారం అందిస్తామని,ఇందిరమ్మ ఇండ్లు త్వరలో ప్రారంభిస్తామని,గ్రామానికి వంద ఇండ్లు చొప్పున గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ట్రిబుల్ ఆర్ తెలంగాణకు మరొక మణిహారమని, దీని ద్వారా పరిశ్రమలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డి.సి.పి. శివరాం రెడ్డి, ఆర్డిఓ అమరేందర్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులుపాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి, నిత్యవసర వస్తువులు వితరణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 21,** దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామానికి చెందిన కారం రామకృష్ణ నివసిస్తున్న ఇల్లు ఈ నెల 17 వ తేదిన షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదానికి గురి కావడంతో సర్వం కోల్పోవడం జరిగినది. అలాగే కష్టపడి వ్యవసాయం చేసి పండించిన పత్తి పంట కూడా అగ్ని ప్రమాదంలో పూర్తిగా అగ్నిప్రమాదంలో దగ్ధం అవ్వడం సర్వం కోల్పోవడం జరిగినది. కట్టు బట్టలతో నిస్సహాయ స్థితిలో ఉన్న నీరుపేద కుటుంబం కారం. రామకృష్ణ కుటుంబానికి మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు 50 కేజీ ల బియ్యం , దుప్పట్లు కంది పప్పు, 5 కేజీల మంచి నూనె, గోధుమ రవ్వ , సబ్బులు, షాంపులు , పంచదార , టీ పొడి , ఉప్పు , పసుపు , కారం ,కూరగాయలు , బాధిత కుటుంబానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి చేతుల మీదుగా అందజేశారు. ఈ నిత్యవసర వస్తువులకు ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ట్రస్టు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి కారం రామకృష్ణ కుటుంబానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు నిర్వాహకులు బూరం.నవీన్ , కనకం. శ్రీకాంత్ , గ్రామీణ వైద్యులు షేక్ అజీజ్, సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య , సొంది. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాకారులతో ప్రదర్శన.



**జాగృతి స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో .**

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో, ఎన్టీఆర్ రోడ్లో గల పార్క్ వద్ద ఖమ్మం పార్టీ శీను కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులపై నివారణ ఏ విధంగా దాని తగ్గ జాగ్రత్తలు సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దాని గురించి పాటల పాడుతూ నృత్యాలు చేస్తూ ప్రజలలో చైతన్యాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాగృతి స్వచ్ఛంద సంస్థ ఎం వీణ, పద్మ, లావణ్య ఖమ్మం కళాకారులు శ్రీను, ప్రేమ కుమారి శివ రోజా చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ పి మౌనికను సత్కరించిన పాకాల దుర్గాప్రసాద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 21,** ఖమ్మం ఏఎస్పిగా ఛార్జ్ తీసుకున్న పోరిక మౌనిక ను దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శాలువాతో సత్కరించిన పాకాల దుర్గాప్రసాద్ కాంట్రాక్టర్ ఐ టి సి, పి ఎస్ పి డి.

ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భద్రాచల ఏజెన్సీ ప్రాంత మట్టిలో వెలసిన విలువైన మాణిక్యం పోరిక మౌనిక.. అని అభినందించారు. దక్షిణ అయోధ్యగా పిలవబడే మన భద్రాచల స్థానికులు.. చదువుల తల్లి పోరిక మౌనిక. మన ప్రాంత వాసి కావటం హర్షణీయం అని కొనియాడిన పాకాల దుర్గాప్రసాద్. యువత చదువు.. అనే మార్గాన్ని ఎంచుకుంటే వారిని విజయం తప్పకుండా వరిస్తుంది అని నిరూపించిన మన భద్రాచల వాసి పోరిక మౌనిక అనీ, మన జీవన అభ్యున్నతిని సాధించే మార్గంలో ఎన్ని వడిదుడుకులు వచ్చినా కెరీర్ విషయం లో అనుకున్న గమ్యాన్ని చేరుకుంటే ఆ జీవితం ధన్యం అని నేను ప్రగాఢంగా నమ్ముతాను అని అంటున్న దుర్గాప్రసాద్ పాకాల..

ఏం సాధిస్తుంది లే ఆ..ఆడ పిల్ల, ఏజెన్సీ వాసి, అని అనుకున్న ఎందరికో గుణపాఠం నేర్పేలా.. తాను కోరుకున్న గమ్యాన్ని చేరుకుని యువత గర్వించే దిశగా విజయ పతాకాన్ని ఎగరవేసిన పోరిక మౌనిక ను.. భవిష్యత్ పట్ల ఆలోచన కలిగిన యువత ఆదర్శంగా తీసుకొని మీ అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని సూచించిన పాకాల దుర్గాప్రసాద్.

# పాలేరు నియోజక వర్గ అభివృద్ధి పనుల పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్షా సమావేశం




**ఖమ్మం, జనవరి 21 సి కె న్యూస్ :** అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి, 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇర్రిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశు వులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాతుల కోసం పోయి ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు.

శోకసముద్రంలో మునిగిన గ్రామం.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** ఆదివారం సెలవు దినం కావడంతో ఆడుకునేందుకు తమకున్న బాతు పిల్లలతో ఆడుకునేందుకు ఇంటి సమీపంలో ఉన్న పొలంలో నీటి కోసం తీసిన గోతిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో పాత ఎస్సీ కాలనీలో ఇస్రం శ్రీను గంగా దంపతులకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు వికాస్ 5వ తరగతి చదువుతున్నాడు. అదే కాలనీకి చెందిన కోలా మహేష్, నాగ మణి లకు ఇద్దరు కుమారులు గాక పెద్ద కుమారుడు సిద్ధార్థ (12) ఏడవ తరగతి చదువుతున్నాడు. సెలవు దినం కావడంతో మిత్రులతో కలిసి ఇంటి సమీపంలో గల పొలంలోని గొయ్యి ఉండటంతో బాతు పిల్లలు ఆడించేందుకు ముగ్గురు కలిసి వెళ్లారు,బాతు పిల్లలను వదిలేందుకు ఇద్దరు దిగగా మూడవ అబ్బాయి చూస్తూ ఉన్నాడు.ఎంతకి పైకి రాకపోవడంతో కాలనీవాసులకు సమాచారం ఇవ్వగా వాళ్ళు వచ్చి వెతకగా ఊపిరాడక మృతి చెందారు.

ఎస్సీ కాలనీ ఇద్దరు చిన్నారులు చనిపోవడంతో కన్నీరు మున్నేరుగా ఉంది.సి ఐ మోహన్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మృతి గల కారణాలు వివరాలను సేకరిస్తున్నారు.

## నంబర్ ప్లేట్లు లేకపోయినా తాగి డ్రైవింగ్ చేసిన ఉపేక్షించేది లేదు.-ఎస్సై కుష కుమార్.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** పట్టణంలోని ద్విచక్ర వాహనాలు నంబర్ ప్లేట్లు లేకపోయినా వాహనం డాక్యుమెంట్స్ లేకపోయినా తాగి వాహనం నడిపిన రాంగ్ పార్కింగ్ చేసిన రాంగ్ రూట్ లో వచ్చిన ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని ఎస్ఐ కుష కుమార్ అన్నారు.

ఆదివారం పలు వాహనాలపై తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించారు..
తనిఖీ చేసిన వారిలో పోలీస్ సిబ్బంది ఎం వి సత్యనారాయణ ,నరేష్, శ్రీనివాస్ కరుణాకర్ లో ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడు మృతి తోటి కార్మికులు ఆర్థిక సహాయం అందజేత...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఆడేపు స్వామి ఆదివారం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న తోటి భవన నిర్మాణ కార్మికులు స్వామి భౌతికాయన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబాన్నీ పరామర్శించి వారికి పదివేలు (10000) ఆర్థిక సాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఈర్ల మైసయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు చుక్క రామచంద్రయ్య, గ్రామ అధ్యక్షుడు ఈసం అంజయ్య, గౌరవ అధ్యక్షుడు యువరాజు, పోచయ్య ,బోడ అంజయ్య, గంధమల్ల నరసింహ, యాదగిరి ఆడపు బిక్షపతి, శ్రీరాములు, అన్నెబోయిన నరసింహ, పంగరేక్క రమేష్ ,దేవరాజు మహేష్, గంధమల్ల మల్లయ్య ,దేవరాజు పెద్ద నరసింహ, శనిగరం పరశురాములు తదితరులు పాల్గొన్నారు

## బియ్యం పంపిణీ చేసిన రేగు ఫౌండేషన్



**రాజాపేట జనవరి 21: సీకే న్యూస్ ప్రతినిధి (మొహమ్మద్ జహంగీర్)** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఇటీవల చేనేత కార్మికుడు ఆడేపు సత్యం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రేపు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అనిత సిద్ధులు, కాకల్లా ఉపేందర్, పో,ట్టబత్తిని వెంకన్న,కనకయ్య, మల్లేశం, సకినాల ఉపేందర్,నరహరి,వెంకటేశం,ఉపేందర్, ఆడేపు జగన్,వెంకన్న, కూర ఉప్పలయ్య, కనకయ్య, దోమల శ్రీశైలం, గోకుల మల్లయ్య తదితరులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు.

## పుడమి సాహితీ వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో సేవ రంగం మరియు నాటక రంగం లో పుడమిరత్నవిశిష్ట సేవ పురస్కారాలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పుడమి రత్న విశిష్ట సేవ పురస్కారం
అందుకున్న ఆత్మకూరు ఎం ప్రముఖులులి
ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రంలో పుడమి సాహితీ వేదిక రి. నెం:668/2020 తెలంగాణ వారి ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆత్మకూరు ఎం పట్టణానికి చెందిన గ్రామ ప్రథమ పౌరుడు శ్రీ జన్నాయికోడే నగేష్ గారికి పుడమిసేవారత్న, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ గారికి మరియు పైళ్ల దామోదర్ రెడ్డి గారికి విశిష్ట కళారత్న సేవ పురస్కారాలు శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సతీమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ గౌరవ శ్రీ లక్ష్మీపార్వతి గారి చేతుల మీదుగాఅందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాస లక్ష్మారెడ్డి పైళ్ళ పద్మారెడ్డి రాచమల్ల సత్తయ్య, పోతగాని మల్లేశ్ గౌడ్ మాద రవిగౌడ్ ఎలగందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు


## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఆర్యవైశ్య సంఘం ఘన సన్మానం





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 21:** యాదాద్రి భువనగిరి జిల్లాఆలేరు పట్టణంలో ఆదివారం రోజు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభినందన ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా వాసవి కన్యాక పరమేశ్వరి అమ్మవారి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం శివాలయం అర్చకుడిచే ప్రత్యేక ఆశీర్వచనం ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందజేశారు.ఆ తర్వాత ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీర్ల ఐలయ్య ను ఘనంగా సన్మానించారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలి : ఎస్సై డి.నాగరాజు



**యాదాద్రి భువనగిరి జిల్లా సి కే న్యూస్ :**
ఆత్మకూరు(ఎం) మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు కీర్తిశేషులు పొన్నగాని రవీందర్ గౌడ్ గారి జ్ఞాపకార్థం బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి గారి ఆర్థిక సహాయంతో పుల్లాయిగూడెం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో 44 టీంలు పాల్గొనడం జరిగింది. ఫైనల్ పోటీలలో మొదటి బహుమతి పుల్లాయిగూడెం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్,రెండొవ బహుమతి రాఘవపురం లేవన్ స్టార్ యూత్, కైవసం చేసుకున్నాయి. ఇట్టి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్ ఐ డి. నాగరాజు గారు విచ్చేసి ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల రమేష్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి జీడీమల్ల సుభాష్ రెడ్డి,
బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య,బిజెపి జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,
బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్,బీజేపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్ష కార్యదర్శులు పిక్క పరశురాములు,కందుల సంతోష్,బూత్ అధ్యక్షులు నర్రాముల రామలింగయ్య, ఆర్గనైజర్లు ఎస్ మహేష్,ఎన్ మహేష్, బి మహేష్, బి మహేష్, సూర్య, ఉదయ్, వేణురెడ్డి, కళ్యాణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకం

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ జనవరి 21 సి కే న్యూస్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞత సభకు విచ్చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకమని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఉద్యమకాలను గుర్తించడంలో కూడా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం న్యాయమైన కోరికలేనని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉద్యమకార్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జ్యోతి రెడ్డి గుండేటి ఐలయ్య పబ్బు ఉపేందర్ బోస్ ఎంపీపీ నూతి రమేష్ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ ఎంపీటీసీ కుందారపు యశోదమ్మ కొమురయ్య మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ మండల కార్యదర్శి బొడిగె సుదర్శన్ చిలుకూరి సత్తిరెడ్డి గంధ మల్లమ్మ కొండూరు నీలమ్మ బత్తిని రవి కొండూరి సత్తయ్య జోగు అంజయ్య కదిరి స్వామి మల్లం వెంకటేశం ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

# మేడారం ట్రస్ట్ బోర్డు లో ఆదివాసీలనే నియమించాలి

● ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ జనవరి 21:** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సమావేశంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ ఆసియా ఖండంలో అతిపెద్ద జాతరైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర లో ఆదివాసుల ఆరాధ దైవాలు అయినటువంటి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సమీక్షిస్తున్న తరుణంలో ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు విషయాలలో గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన దాన్ని అమలు చేయాలని చూస్తున్నారని దాని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తీవ్రంగా విమర్శిస్తున్నారు దాని రద్దు చేయాలని కోరుతున్నాడు గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాలు రెండుసార్లు ఏర్పడిన సందర్భంలో మేడారం ట్రస్ట్ బోర్డులో , ఆదివాసీలను కాకుండా గిరిజనేతర డైరెక్టర్లు నియమించడం జరిగింది , గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను మోసం చేయడం జరిగినది గిరిజనేతర డైరెక్టర్లకు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు వాళ్లకు తెలియదు ఆదివాసి డైరెక్టర్లను ఏర్పాటు చేపిస్తే వాళ్ల సంస్కృతి సంప్రదాయాలు , ఏ చెట్టుకు మొక్కాలి ఏ పుట్టకు మొక్కాలి అనేది ఆదివాసీలకు తెలుసు నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరుణంలో మేడారం జాతర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మరియు డైరెక్టర్ పూర్తిస్థాయి కమిటీ ఆదివాసీల తోటే ఏర్పాటు కావాలనేదే ఆదివాసి ప్రజల యొక్క కోరిక,, నియమించని ఎడల ప్రజా పోరాటాలు మొదలుపెడతాం దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారితో రివ్యూ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు









**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆదివారం రోజు జరిగిన జిల్లా స్థాయి అధికారుల రివ్యూ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వేంకట రెడ్డి గారి తో పాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి పై విప్ బీర్ల ఐలయ్య గారు మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిగారితో,అధికారులతో మాట్లాడారు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకవెళ్లారు.యాదగిరిగుట్ట అభివృద్ధి పేరు మీద అనాలోచిత నిర్మాణాల పై చర్చించారు..నియోజకవర్గంలో అత్యవసరమైన రోడ్లు, భవనాలు,చెక్ డ్యాములు,కాలువలు,బ్రిడ్జిలు నిర్మాణాలపై చర్చించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**జనవరి 21 తల్లాడ సి కె న్యూస్ ప్రతినిధి విజయ్:** జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన గార్లపాటి నరసింహారావు ద్విచక్ర వాహనంపై తల్లాడ వస్తుండగా శ్రీ క్రిష్ణ కోల్డ్ స్టోరేజ్ ఎదురుగా యాక్సిడెంట్ జరిగినది. వివరాల్లోకి వెళితే తల్లాడ నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న లారీ టు వీలర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి జూలూరుపాడు మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన గార్లపాటి నరసింహారావు వయసు 35 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందినాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు

# ఖమ్మం జిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం




**ఖమ్మం, జనవరి 21: సి కె న్యూస్ ప్రతినిధి విజయ్ :** అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి, 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో



ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గౌరెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఐ ని ఆదరించండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణలి**



**జనవరి 21 సికె న్యూస్ ప్రతినిధి విజయ్:**ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 99 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు తల్లాడ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకులు తమరు వెంకటేశ్వర్లు గారి ఇంటి దగ్గర జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికి భూమి కావాలని నైజాం నవాబుకు వ్యతిరేకంగా అనేక పోరాటం నిర్వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈ దేశంలో మతోన్మాద శక్తులు పెట్రేగి పోతున్నాయని దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలు గాలికి వదిలి దేవుడి పేరుతో రాముడు పేరుతో ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయటం కోసం ప్రయత్నం చేస్తుందని కులాల మతాల మధ్య సిచ్చుబెట్టి దేశాన్ని చీల్చే కుట్రలో భాగంగానే అయోధ్య రామమందిరం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు అసలైన రాముడు క్రతువు కాదని అది బిజెపి రాముడు కాదు అని అనేకమంది హిందూ మత సాంప్రదాయవాదులు ఈ నెలలో రామాలయం ప్రారంభం చేయకూడదని చెబుతున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని పీఠాధిపతుల మాటలను కూడా రామాలయాన్ని ప్రారంభించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు ఎన్నికల కోసమే రాజకీయం చేస్తున్న మోడీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని మోడీని ఓడించడమే ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉరుసు రమేష్ సీనియర్ నాయకులు తమ్మర వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి స్వర్ణ రాయప్ప మహిళా సమైక్య మండల నాయకులు గుగులోతు నాగమణి మహిళా డివిజన్ నాయకులు ఎస్.కె రంజాన్ బి తదితరులు పాల్గొన్నారు

# సమస్యకు స్పందించి మరమ్మతులు చేయించిన ఏఈకి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ కిరణ్ బాబు, రైతులు





**జనవరి 21 తల్లాడ సికే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని పినపాక విద్యుత్ ఫీడర్ పరిధిలోని కొడవటిమెట్ట(రెడ్డిగూడెం) గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులకు గురైంది. ఈ విషయాన్ని రైతులు అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ కు సమాచారం ఇచ్చారు. స్పందించిన ఏఈ వెంటనే సంబంధిత లైన్మెన్ అధికారులకు విషయాన్ని చెప్పి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. ట్రాన్స్ ఫార్మర్ కు తక్షణమే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు. అడిగిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ఏఈ రాజేష్ కు, సిబ్బందికి సర్పంచ్ కిరణ్ బాబు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహేష్-రాజమౌళి హీరోయిన్ ఎవరబ్బా?



ప్రతీ హీరోయిన్ కి డ్రీమ్ రోల్స్ అంటూ కొన్ని ఉంటాయి. ఫలానా పాత్రలో కనిపించాలని.. ఫేమస్ దర్శకులతో పనిచేయాలని...స్టార్ హీరోల చిత్రాల్లో నటించాలని ఇలా ఆశపడటం సహజం. కానీ దేశం గర్వించదగ్గ రాజమౌళి లాంటి సినిమాలో ఛాన్స్ అంటే? ఎంత కష్టమో చెప్పాల్సిన పనిలేదు. అందులో అవకాశం అంటే నిజంగా పెట్టి పుట్టాలి. అప్పుడే అతనితో పనిచేసే అవకాశం వస్తుంది. 'బాహుబలి%--%తో పాన్ ఇండియా మేకర్ అయిన తర్వాత ఆయన రేంజ్ అంతకంతకు పెరిగిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన దర్శకత్వంలో పనిచేసిన హీరోయిన్లు ఇద్దరు ముగ్గురు మాత్రమే. బాహుబలిలో అనుష్క.... ఆ తర్వాత తెరకెక్కించిన ఆర్ ఆర్ ఆర్ లో అలియాభట్ మాత్రమే. వీరిద్దరే పాన్ ఇండియా మేకర్ అయిన తర్వాత రాజమౌళితో పని చేసారు. తదుపరి సూపర్ స్టార్ మహేష్ తో మరో పాన్ ఇండియా సినిమాకి ప్లాన్ చేస్తున్నారు.





ఇందులో ఏ హీరోయిన్ నటిస్తుందో ? తెలియదు. కానీ ఓ పెద్ద స్టార్ హీరోయిన్ నటిస్తుంది అన్నది వాస్తవం. ఆ అదృష్టం ఎవరికి వస్తుందో తెలియదు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకూ అన్ని పరిశ్రమల హీరోయిన్లు ఆ ఛాన్స్ ఎవరిదవుతుందని ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ఆయన పిలవాలగానే వచ్చి వాలిపోవ డానికి ఎంతో మంది భామలు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటివరకూ ఏ నటి పేరు వినిపించిలేదు.నెట్టింట ప్రచారం కూడా మొదలవ్వలేదు. ఆ సినిమాకి సంబంధించి స్టోరీ పనుల్లోనే రాజమౌళి నిమగ్న మవ్వడంతో హీరోయిన్ టాపిక్ ఇంకా మొదలవ్వలేదు. కానీ చర్చకు ఇంకెంతో సమయం లేదు. గుంటూరు కారం పూర్తయిన నేపథ్యంలో మహేష్ ఫ్రీ అయిపోయాడు. దీంతో రాజమౌళి నటీనటులకు సంబంధించిన పనులు మొదలు పెట్టే అవకాశం ఉంది. అటుపై ప్రాజెక్ట్ కి అవసరమైన వర్క్ షాప్ లు కొన్నింటిని నిర్వహిస్తారు.

ఆకుపచ్చ రంగులో మెహ్రీన్ లుక్స్

# ఇంటిమేట్ సీన్స్‌లో ఇబ్బంది పడతాను: అంజలి

అందాల నటి, తెలుగింటి సీతమ్మ అంజలికి సౌత్ లో ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. అంజలి 2006లో తెలుగు-భాషా రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం ఫోటోతో నటనా రంగంలోకి ప్రవేశించింది. శివ నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆనంద్ , ముక్త కూడా కీలక పాత్రల్లో నటించారు. అనువాద చిత్రాలు షాపింగ్ మాల్, జర్నీ వంటి హిట్ చిత్రాలతో ఈ భామ మంచి పేరు తెచ్చుకుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంతో వేగం పుంజుకుంది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస అవకాశాలు అందుకున్న అంజలి గీతాంజలి లాంటి నాయికా ప్రధాన చిత్రంతోను ఆకట్టుకుంది. మాచర్ల నియోజకవర్గం, వకీల్ సాబ్, బైరాగీ, పావ కథైగల్ వంటి చిత్రాలతో భారీగా అభిమానులను సంపాదించుకుంది. అటుపై మలయాళం, కన్నడ చిత్రాలలో తనదైన ప్రతిభతో దూసుకుపోయిన అంజలి కెరీర్ జర్నీ ఇటీవల కొంత నెమ్మదించిందనే చెప్పాలి. ప్రస్తుతం తన తదుపరి తమిళ చిత్రం %--%యెజు కాదల్ యెజు మలై%--% నిరంతరం హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. అంజలి ఇటీవల మీడియాతో సంభాషించింది. తాను ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించేప్పుడు చాలా అసౌకర్యానికి గురవుతానని తెలిపింది.



ముద్దు సన్నివేశాలు, బెడ్ రూమ్‌లో సన్నిహిత సన్నివేశాలను చిత్రీకరించడం వెనుక ఉన్న సవాళ్ల గురించి అంజలి ఓపెన్ గా మాట్లాడింది. అంజలి రొమాంటిక్ సన్నివేశాలను చిత్రీకరించే సమయంలో ఇబ్బందికి గురయ్యానని కూడా వెల్లడించింది. అలాంటి సన్నివేశాలు అవసరం కాబట్టి అందులో నటించడానికి నిరాకరించలేమని చెప్పింది. ఇలాంటి సన్నివేశాలను చిత్రీకరిస్తున్నప్పుడు తన సహనటుడు తన గురించి ఏమనుకుంటాడోనని ఎప్పుడూ ఆందోళన చెందుతుంటానని చెప్పింది. అంజలి మాట్లాడుతూ, %----%ఇలాంటి సన్నివేశాల చిత్రీకరణలో నేను ఎప్పుడూ సిగ్గుపడతాను.. తరచుగా సిగ్గును దాచుకుంటాను. ఇద్దరు ప్రేమికుల మధ్య కెమిస్ట్రీకి.. నటుల మధ్య కెమిస్ట్రీకి పూర్తి భిన్నంగా ఉంటుందని నాకు తెలుసు. ఇది నా సహనటులను ముద్దుపెట్టుకోవడం.. వారితో సన్నిహిత సన్నివేశాలు చేస్తున్నప్పుడు నాకు కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది.. అని తనలోని మదనాన్ని ఓపెనైంది.

అంజలి ఇటీవల తన పెళ్లి పుకార్ల గురించి ఓపెనైంది. నాకు సినీ పరిశ్రమలో చాలా మంది స్నేహితులు ఉన్నారు. కాబట్టి నా గురించి ఎవరితో లింకప్ చేసి రాయాలో మీడియా వారే నిర్ణయిస్తారు. గతంలో నేను తమిళ నటుడు జైతో డేటింగ్ చేస్తున్నానని గాసిప్ స్ప్రెడ్ చేశారు. అప్పుడు నేను ఒక వ్యాపారవేత్తను వివాహం చేసుకున్నాను.. అమెరికాలో స్థిరపడ్డాను అని వారు చెప్పారు. ఈ వార్తలు చూస్తుంటే ఎప్పుడూ నవ్వుతూ నాకు తెలియకుండానే పెళ్లి చేసుకున్నానేమో అనిపిస్తుంది! అని అంది. అంజలి చివరిగా మలయాళం-భాష క్రైమ్ థ్రిల్లర్-డ్రామా 'ఇరట్ట'లో నటించింది. దీనికి రోహిత్ %వీ+% కృష్ణన్ దర్శకత్వం వహించారు. అతడే రచయిత. ఈ చిత్రంలో జోజు జార్జ్ ద్విపాత్రాభినయం చేయగా, అంజలి, ఆర్య సలీం, శ్రీకాంత్ మురళి కీలక పాత్రలు పోషించారు.



నేహా మాలిక్ యొక్క స్టీమీ లుక్స్